www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

శుక్రవారం 10 నవంబర్ 2023









# పండుగ చుట్టూ సినిమా








# పండుగ చుట్టూ సినిమా

*పేర్లుగా మారిన తెలుగు పండుగలు*
*సినీ పుటల్లో కొత్త చరిత్ర*
*పాటగా మారిన పండుగ ప్రాముఖ్యత*
*గతంలో సంక్రాంతి మాత్రమే హైలెట్*
*ఇప్పుడు ప్రతి పండుగా చిత్రమే*
*ఈసారి పండుగ సినిమాల్లో శ్రీలీల హవా*

**సినిమాకు టైటిల్ సగం బలాన్ని ఇస్తుంది. దీన్ని సినీ పరిశ్రమ గట్టిగానే నమ్ముతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరువుకునే పండుగలు ఇప్పుడు సినిమాల రూపంలో కండ్ల ముందుంటున్నాయి. పండుగ ప్రాముఖ్యతను చెప్తూనే.. దానిలో ఇంత ప్రేమ, మరింత కోపం, ఇంకొంత పగ, ప్రతీకారాలను చేర్చి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.**

నిజానికి, పండగలు అనగానే అందరిలో సంతోషం కనిపిస్తుంది. బంధువులు, మిత్రులు, అంతా కలిసి పండుగలు జరువుకుంటూ హ్యాపీగా జాలీగా గడువుతారు. తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగ.. ఏపీలో సంక్రాంతి పండుగలు అయితే మరింత స్పెషల్. ఈ రెండు పండగులకు ప్రత్యేక ఏర్పాట్లే ఉంటాయి. ఎంతో సంబురంగా జరువుకుంటారు. ఇటు ఉగాదిని ఇరు రాష్ట్రాల్లో ఎంతో గొప్పగా జరువుకుంటారు. పండగ ఏదైనా పండుగే. అన్ని ప్రాంతాల్లో అందరి ఇళ్లల్లో సంతోషాలను వెల్లి విరిసేలా చేస్తాయి. అందరిలో ఆహ్లాదాన్ని నింవుతాయి. అలాగే పండుగల పేరుతో వచ్చిన చాలా సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. పండుగనే కథగా చేసుకుని సినిమాలు తెరకెక్కించారు.

## బాలివుడ్‌లో ఆడిన బతుకమ్మ

తెలంగాణ ప్రాంతంలోని అతిపెద్ద పండుగ బతుకమ్మ. ఈ పేరుతో ఏకంగా సినిమాలు వచ్చాయి. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ప్రతి ఒక్కరి చేతిలో బతుకమ్మ సందడి చేసుకున్నది. కేవలం తెలంగాణ, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ఈసారి బతుకమ్మ పండుగ బాలివుడ్‌కు పాకింది. సంస్కృతి సంప్రదాయాలను



ప్రతిబింబించే పాటలను, సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ గౌరవిస్తారు. ప్రాంతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తూ రూపొందుతోన్న చిత్రాలకు భారీ విజయాలు అందిస్తున్నారు. తెలుగు సినిమాల్లో తెలంగాణ పండుగ బతుకమ్మ నేపథ్యంలో పాటలు అప్పుడప్పుడూ వినబడుతున్నాయి. ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అందులో కొత్తేమీ లేదు. బాలీవుడ్ సినిమాలో బతుకమ్మ పాట వినబడిందంటే.. అది నిజంగా విశేషమే. బాలీవుడ్ భాయిజాన్ సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా నటించిన బాలీవుడ్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్'. ఆయన సరసన బుట్ట బొమ్మగా తెలుగు ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టిన స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే కథానాయిక. ఈ సినిమాలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన, ఆడబిడ్డల మనసుకు దగ్గరైన బతుకమ్మ పండుగ నేపథ్యంలో పాటను రూపొందించారు. 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్'లో భలే ముద్దు ముద్దుగా పూజా హెగ్డే నృత్యం చేశారు. తెలంగాణ పల్లె సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా పాటను చిత్రీకరించారు. లంగా వోణి వేసి, కొప్పులో మల్లెవూలు పెట్టి, మెడ నిండా నగలతో బతుకమ్మ పాటలో పూజా హెగ్డే తెలంగాణ పడుచులా నృత్యం చేసింది. అంతేకాదు.. ఫ్యామిలీ స్టార్ విక్టరీ వెంకటేష్, సల్మాన్ ఖాన్ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించడం ఈ పాట ప్రత్యేకత. బతుకమ్మ పర్వదినం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. భారతీయ సంస్కృతిలో వువ్వులను వూజించే గొప్ప పండుగ ఇది. తెలంగాణ అమ్మాయిలు సంబరంగా చేసుకునే, ఎంతో విశిష్టత ఉన్న బతుకమ్మ పండుగ పాటలో నేను కనిపించడం ఆనందంగా ఉంది. సల్మాన్ ఖాన్ గారు, వెంకటేష్ గారు, భూమిక గారితో పాటలో సందడి చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. తెలంగాణ బతుకమ్మ పండుగకు మా టీమ్ నుంచి భక్తితో సమర్పించిన కానుక ఇది అంటూ వూజా హెగ్డే సైతం బతుకమ్మ ను ఆవిష్కరించుకున్నది.




## పండుగల పేరుతో వచ్చిన సినిమాలు

పండగులనే ప్రధానంగా తీసుకుని తీసిన చిత్రాలు చాలా మేరకు సక్సెస్ అయ్యాయి. పండుగలకు సినిమాలు రిలీజ్ చేయడం సహజమే. కానీ, పండుగ కథాంశంగా తీసుకుని.. పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూనే.. కుటుంబ తగాదాలు, కుటుంబాల్లో వివాదాలు, గ్రామాల్లో కక్షలను తెరకెక్కించారు. అందులోనూ ప్రేమ పక్షులను సైతం దింపారు. దీంతో ఎక్కడో ఓ చోట ప్రేక్షకులకు కనెక్ట్ అవుతున్నాయి. ఇలా పండుగల పేరుతో వచ్చిన సినిమాలను ఓసారి పరిశీలిస్తే..

ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా ఉగాది. 1997లో ఫ్యామిలీ డ్రామాగా విడుదలై మంచి టాక్ సంపాదించింది. తమిళ సినిమా శివకాశికి రీమేక్‌గా వచ్చిన కళ్యాణ్ రామ్ సినిమాకి తెలుగులో విజయ దశమి అనే టైటిల్ పెట్టారు. వి సముద్ర డైరెక్ట్ చేశారు. కృష్ణవంశీ డైరెక్షన్‌లో జూనియర్ ఎన్టీఆర్, ఇలియానా, ఛార్మి చేసిన సినిమాకి రాఖీ సినిమాలో ఆడవాళ్లు ఎదుర్కొంటున్న హింస, గృహహింసను చూపించారు. ఇక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ కేరాఫ్ అడ్రస్ అయిన విక్టరీ వెంకటేష్, శ్రీకాంత్ కలిసి చేసిన సినిమా సంక్రాంతి. శివ ముప్పలనేని డైరెక్ట్ చేసిన ఈ సినిమా హిట్ అయింది. జోష్ సినిమా ఫేమ్ వాసు వర్మ డైరెక్ట్ చేసిన కృష్ణాష్టమి సినిమా లో సునీల్ హీరోగా చేశాడు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించారు. ఇక, విజయ నిర్మల డైరెక్ట్ చేసిన భోగి మంటలు సినిమా 1981లో రిలీజ్ అయ్యింది. కృష్ణ హీరోగా చేశారు. ఉదయ్ కిరణ్, నువ్వే కావాలి హీరోయిన్ రిచా కలిసి చేసిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ హోలీ. తమిళంలో జయం రవి, భావన ప్రధాన పాత్రల్లో నటించిన మాస్ ఎంటర్‌టైనర్ చిత్రానికి దీపావళి అనే టైటిల్ పెట్టారు. ఇప్పుడు మరో మూవీ కూడా ఇదే పేరుతో విడుదలవుతున్నది. కన్న డలో మహాలక్ష్మి, వజ్రముని, సత్యప్రియ, చేతన్రాజ్ లాంటి ప్రముఖ కన్నడ నటులు థో దుర్గాష్టమి అనే భక్తిరస చిత్రం చేశారు. నేచురల్ స్టార్ నాని, కీర్తి సురేష్ లీడ్ రోల్స్ చేస్తున్న తెలంగాణ బ్యాక్ డ్రాప్ మూవీకి దసరా అనే టైటిల్ పెట్టారు. ఈ సినిమా కూడా విజయం సాధించింది.




## ఈసారి దీపావళికి డబ్బింగ్ సినిమాలే

ఇక, పండుగల పేర్లతో వచ్చిన సినిమాలను పక్కన పెడితే.. ప్రతి పండుగకు ఏదో ఓ కొత్త సినిమాను విడుదల చేయడం ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. అయితే, దీపావళి లాంటి మంచి పండుగ సీజన్‌ను మాత్రం తెలుగు దర్శకులు ఎప్పుడూ పెద్దగా ఉపయోగించుకోలేదు. అదే వరుస ఈసారి కూడా కనిపిస్తున్నది. గతంలో దీపావళికి ఏదో ఒక మిడ్ రేంజ్ సినిమా అయినా ఉండేది. కానీ.. ఈ ఏడాది మరీ దారుణంగా తెలుగు నుంచి అసలు రిలీజే లేకుండా పోయింది. డబ్బింగ్ సినిమాలే ఈ పండక్కి హవా సాగించబోతున్నాయి. తమిళ అనువాదాలు జపాన్, జిగర్తండా డబులెక్స్.. హిందీ డబ్బింగ్ మూవీ టైగర్-3 దీపావళికి తెలుగు రాష్ట్రాల థియేటర్లకు వస్తున్నాయి.

## పాటలకు ఎగబాకిన పండుగ

సినిమాల్లో ఇప్పుడు పాటలు పండగులతోనే ముడిపడి ఉంటున్నాయి. తాజాగా వచ్చిన భగవంత్ కేసరిలో కూడా దసరా పాట ఆకట్టుకున్నది. జానపదాలైనా, పల్లెరాగాలైనా, సంప్రదాయ సంగీతమైనా .. ఒక్కోటి ఒక్కో భావన, సంధర్భం, స్పందనని తెలియజేస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ఇలాటివే మన సినిమాల్లో ఇప్పుడు పాటలుగా మారాయి. చాలా ఏళ్లుగా విడుదలైన తెలుగు సినిమాల్లో సామాన్యంగా ప్రేమగీతాలు, పిల్లల పాటలు, లాలిపాటలు, శృాఎంగారగీతాలు, విషాదగీతాలు మొదలైనవి ఉండేవే. కాని మనవైన పండుగ లను, వాటి సంబరాలను ఎన్నో అందమైన, శ్రావ్యమైన, జనరంజకము లైన పాటలుగా అందిస్తున్నారు. ఈ పాటలు ఆ సినిమా వరకే కాకుండా ఆయాపండుగల వేళలో రేడియో, టీవీల ద్వారా మనకు పండుగ వాతావరణాన్ని సృష్టించి ఆనందోల్లాసాలు కలిగిస్తాయి.

మరోవైపు భారతీయ సంస్కృాఎతిలో పండుగలు ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉన్నాయి. రుతువులకనుగుణంగా సంవత్సరం పొడువునా వేర్వేరు పండుగలు జరువుకోవడం హిందువుల ఆచారం. ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత, దానికి సంబంధించిన నమ్మకాలు, ఆచారవ్యవహారాలు ఉంటాయి.


3వ పేజీలో తరువాయి

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 10 నవంబర్ 2023

రెండవ పేజీ తరువాయి

## సంక్రాంతి స్పెషల్

తెలుగు రాష్ట్రాలు ఏర్పాటునాటికి సినిమాల్లో సంక్రాంతి హవా సాగింది. సినిమాల్లో సంక్రాంతిని గొప్ప పండుగగా చూపించడమే కాదు.. సంక్రాంతికి పెద్ద హీరోల సినిమాలన్నీ వరుసగా రిలీజ్ చేశారు. సంవత్సరంలో వచ్చే పండుగలన్నింటిలో సంక్రాంతి పెద్ద పండుగ. వరుసగా నాలుగు రోజుల పాటు చేసే పండుగ మరోటి లేదు. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇలా నాలుగు రోజులు సందడే. ఇందులో సంక్రాంతి పేరుకు తగినట్టే ' పెద్ద పండుగ



' అనాదిగా ఇది రైతుల పండుగ. అందుచేత సినిమా పరిశ్రమలో కూడా ఈ పండుగపై గురి ఎక్కువ. మొదటినుంచీ, సంక్రాంతికి ఎక్కువ సినిమాలు విడుదల చేయడం రివాజుగా వస్తోంది.


తెలుగు చలనచిత్రాలలో సంక్రాంతి పండుగకు పెద్ద పీటే వేసారని చెప్పవచ్చు. సంవత్సరంలో తొలి పండుగ సంక్రాంతికి ఎంతోమంది తెలుగు సినీనటులు, నిర్మాతలు, దర్శకులు తమ సినిమాలు విడుదల చేయాలని ఆరాటపడుతుంటారు. మన తెలుగు సినీ దర్శక, నిర్మాతలు సంక్రాంతి అనే శీర్షికతో సినిమాలు తీయడమే కాకుండా తమ చిత్రాలలో అవకాశం వున్న మేరకు సంక్రాంతి సంబరాల సన్నివేశాలకు, పాటలకు చోటిచ్చారు. ఆయా సందర్భాలకు అనుగుణంగా తెలుగు సినీకవులు సంక్రాంతి ఉత్సాహాన్ని తమ పాటలలో నింపారు. సంక్రాంతి సినిమా పాటలలో కొన్ని పూర్తిగా ఆ వేడుకలకు అద్దం పట్టేవయితే – మరికొన్ని పల్లవులకో ఒకటి రెండు చరణాలకో పరిమితమయ్యేవిగా ఉన్నాయి.. తెలుగు సినిమాలలో సంక్రాంతికి సంబంధించిన తొలి పాట రక్షరేఖ (1949) చిత్రంలో పెట్టారు. బలిజేపల్లి లక్ష్మీకాంతం రాసిన ఈ పాట పండుగ పొంగళ్ళు గంగమ్మా! పాలవెల్లి పొంగళ్లు, కమ్మ పాయసాలు పొంగే ఆరగింపు గంగమ్మ తల్లి అనే పల్లవితో ఉంటుంది. సంక్రాంతి (1952) చిత్రానికి బలిజేపల్లి రాసిన జేజేలమ్మా జేజేలు – సంక్రాంతిలక్ష్మికి జేజేలు అనే పాట అప్పట్లో వీక్షకులకు కన్నులపండుగ చేసింది. ఆ తర్వాత టి. ప్రకాశరావు దర్శకత్వంలో పీపుల్స్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన పల్లెటూరు (1952) చిత్రంలో కూడా ఆ సంక్రాంతికి ఈ సంక్రాంతికి అనే పాటను ఘంటసాల, ఎం.ఎస్.రామారావుగారు పాడిన పాట మరువలేము. కాని ఈ పాటలో సంక్రాంతి ప్రస్తావన తప్ప పండుగ విశేషాలు ఎక్కువగా లేవనే చెప్పవచ్చు.... ఇంకో చిత్రం నాగయ్య దర్శకత్వంలో అవరిండియా నిర్మించిన నా యిల్లు (1953) లో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి కలం నుంచి వెలువడిన గీతం గొబ్బిళ్ళో గొబ్బిళ్ళో వచ్చేనమ్మా సంక్రాంతి అంటూ సంక్రాంతి అందాలను ఎంతో రమ్యంగా వర్ణించారు. చిత్తూరు వి. నాగయ్య, అద్దేపల్లి రామారావు సంగీత దర్శకత్వంలో ఒలియో ఒలియో అంటూ ఎస్.ఎల్ గానసరస్వతి బృఎందం ముగ్గులు, గొబ్బిళ్లు, భోగిపళ్లు, డూ డూ బసవన్నలగురించి చెవ్తూ పండుగ శోభను మన కళ్ల ముందుకు తీసుకువచ్చారు. ఇక ప్రతీ సంవత్సరం సం క్రాంతి పండుగ అనగానే మనందరికీ తప్పకుండా గుర్తుకువచ్చే మొదటిపాట ఉండమ్మా బొట్టు పెడతా చిత్రంలోని రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా అనేది. దేవులపల్లి కృష్ణ శాస్త్రిగారు రాసిన ఈ పాట స్వరబ్రహ్మ కె.వి.మహాదేవన్ స్వరపరచగా బాలసుబ్రహ్మణ్యం, సుశీల గానం చేసారు.. పౌష్యలక్ష్మి






రూపంలో ఉన్న మహాలక్ష్మిని తమ ఇంటికి రమ్మని ఆహ్వానిస్తూ మొదలయ్యే ఈ పాటలో సంక్రాంతి పండుగకి సంబంధించిన అన్ని విశిష్టతలను, తెలుగింటి సంక్రాంతి ఎలా ఉంటుందో తేట తెలుగు పదాలలో రమణీయంగా తేట తెలుగుమాటలలో మన కళ్లకు కట్టినట్టు చూపించారు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. ఈ పాట విన్నవారందరికీ కూడా సంక్రాంతిలక్ష్మిని తమ ఇంటికి ఆహ్వానిస్తున్న భావన కలుగుతుంది. సంక్రాంతి పండుగనాడు హరిదాసు ప్రతీ ఇంటి నుంచిబియ్యం దానంగా తీసుకుని ఆ ఇంట కొలువై, ఆ ఇంటివారందరినీ చల్లగా చూడమని ఆ కలువుల రాణిని ఆహ్వానిస్తున్నాడు. కడివెడు నీళ్ళూ కలాపు చల్లీ గొబ్బిల్లోయ్ గొబ్బిల్లూ అని గొబ్బిళ్లు తట్టుతూ పాటలు పాడే ఉషారైన ఆడపిల్లలూ, పాడిచ్చే గోవులకూ పసువూ కుంకం, పని చేసే బసవనికీ పత్రీ వుష్పం అని ఆలపిస్తూ తమ ఇంటి గోసంపదను వూజించే అమ్మాయిలు, గాదుల్లో ధాన్యం, కావిళ్ళ భాగ్యం.. కష్టించే కావులకూ కలకాలం సౌఖ్యం అంటూ ఎన్ని రకాలుగా, ఎంత వేడుకగా జరువుకున్నా అన్నదాతలైన రైతుల గాధులన్నీ ధాన్యంతో నిండుగా ఉండాలని వాళ్లతో పాటు మనమందరం మనస్ఫూర్తిగా కోరుకోవాలి. అచ్చతెలుగు గ్రామీణ వాతావరణాన్ని అడుగడుగునా ప్రతిబింబించేలా చిత్రీకరించిన ఈ పాటలో. మధురమైన సంగీతము, సాహిత్యం కలిసి, మన మనసుకు హత్తుకునే ఈ పాటన ఎప్పటికి మరవురాని ఆణిముత్యం . మంచిరోజులు వచ్చాయి చిత్రంలో ఈ నాటి సంక్రాంతి అసలైన పండగా ఈ పాట సంక్రాంతి పండుగ విశేషాలని కాకుండా కష్టజీవులకి, రైతులకి అది ఎంత ముఖ్యమైనదో చెవ్తుంది. కొసరాజు రచించిన ఈ పాట మొత్తం సోషలిస్ట్ భావాలతో రాసినట్టుగా కనిపిస్తుంది. ఇక సంక్రాంతి అనగానే తప్పనిసరిగా గుర్తు చేసుకునే పాట భోగిమంటలు సినిమాలోని భోగుల్లో భోగుల్లో అంటూ సాగే ఈ పాట పల్లవిలో భోగి గురించి విశేషాలతో మొదలవుతుంది. ఆచార్య ఆత్రేయ సాహిత్యంలో రమేష్ నాయుడు స్వరపరిచారు.






సంబరాల సంకురాత్రి అనే పాట. ఎస్. పి.బాలసుబ్రహ్మణ్యం, సుశీల, జానకి స్వరాలలో పండుగ విశే షాలను, ఆటపాటలు హుషారుగా అందించారు. సింధూరం చిత్రంలోని ఏడు మల్లెలెత్తు సుకుమారికీ అనే పాటలో కూడా సంక్రాంతి సంబరాలని చాలా అందంగా, ఉత్సాహంగా జరువుకు న్నట్టు చూపిస్తూ, సాహిత్యంలోనూ పండుగకి సంబంధించిన ఎన్నో మంచి పదాలు వినిపించారు. దీనికి భోగి పళ్ళు పోయాలి రోయ్ ఏమి దిష్టి తగిలిందో, హరిలో రంగా హరీ, సువ్వి సువ్వి గొబ్బెళ్ళు పాటలు నిదర్శనాలు. ఇందులో చాలా ప్రస్ఫుటంగా పండుగ మీదే సాహి త్యం అంతా నడుస్తుంది. ఇక సంక్రాంతి సినిమాలో డోలీ.. డోలీ...డోలీ రే అంటూ మొదలై కుటుంబం అంతా కలిసి ఆనందంగా సంక్రాంతి పండుగ చేద్దామా అనే పాట సినిమాలో సన్నివేశం కూడా సంక్రాంతి కావడమే విశేషం. ఇలా సంక్రాంతి పండుగనాటి ప్రతీ వివరాన్ని, విశేషాన్ని అక్షరాలుగా మార్చి తమ పాటల్లో పొదిగిన గీతరచయితలెందరో ఉన్నారు.

## ఈసారి శ్రీలీల హవా

వినాయకచవితి, దసరా, దీపావళి వచ్చే పెద్ద హీరోల సినిమాల్లో హీరోయిన్గా శ్రీలీలకే అవకాశాలు ఎక్కుకవగా దక్కాయి. ఇప్పటికే స్కంద మూవీ విడుదల అయింది. రామ్ హీరో కాగా, శ్రీలీల హీరోయిన్. ఈ సినిమా బోయపాటి దర్శకత్వం వహించారు. భగవంత్ కేసరి విడుదల అయింది. ఈ సినిమాలో బాలకృఎష్ణ హీరో. అనిల్ రావివూడి దర్శకత్వం వహించారు. శ్రీలీల కీలక పాత్ర పోషించింది. కాజల్ మరో హీరోయిన్. దీపావళికి హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా ఆది కేశవ మూవీ విడుదల కానుంది. హీరోయిన్ శ్రీలీలే కావడం విశేషం. క్రిస్మస్ పండగ సమయంలో నితిన్ 'ఎక్స్ట్రాడ్నరీ' చిత్రంలో శ్రీలీల నటిస్తోంది. సంక్రాంతి పండగకు రానున్న 'గుంటూరు కారం'లో మహేష్ సరసన కూడా శ్రీలీలను ముందుగా తీసుకున్నా.. ప్రస్తుతం పక్కనపెట్టినట్లు టాక్.



(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# టాప్ సీక్రెట్స్ చెప్పిన ఆ ముగ్గురు...

## ప్రియాంకకి ప్రేమగా తినిపించిన భోలే.. భార్య కోరికని బయటపెట్టిన బిడ్డ

ఈ వారం మొత్తం బిగ్బాస్ ఎమోషన్స్తో పిండేస్తున్నాడు. ఈరోజు ఎపిసోడ్లో గౌతమ్ తల్లి, ప్రియాంక లవర్ శివ హౌస్లోకి ఎంట్రీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా పాట బిడ్డ భోలే షావలి భార్య కూడా హౌస్లోకి అడుగుపెట్టారు. ఇందుకు సంబంధించిన ప్రోమోపై ఓ లుక్కేద్దాం.

### అందరికీ తినిపించి

ఉల్లాసంగా భోలే దరువు కొడుతూ అందరినీ ఎంటర్టైన్ చేస్తుండగా తన భార్య సైలెంట్గా హౌస్లోకి వచ్చారు. దీంతో వెంటనే భోలే వెళ్లి భార్యను హత్తుకోగానే శోభా, ప్రియాంక ఆనందంతో గట్టిగా అరిచారు. ఇక తర్వాత హౌస్లో అందరితోనూ చాలా బాగా మాట్లాడి.. ఒక్కొక్కరికి తన చేతితో తినిపించారు భోలే వైఫ్. ఈ సందర్భంగా కిచెన్లో ఉన్న ప్రియాంకకి కూడా అంతే ఆప్యాయంగా తినిపించడం ప్రోమోలో హైలెట్ అయింది. నిజానికి భోలే-ప్రియాంక మధ్య జరిగిన గొడవలు అన్నీ ఇన్నీ కావు. కానీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా భోలే వైఫ్ చాలా బాగా పలకరించారు. ఇక శోభాకి కూడా ప్రేమగా హగ్ ఇచ్చారు.




### పాటగానే పోతా

ఇక తర్వాత తన భార్యతో ఏకాంతంగా మాట్లాడాడు భోలే. మూడో వారం, నాలుగో వారం మీరు బాగా అని ఆమె ఏదో చెబుతుంటే మంచిది సంతోషం అంటూ బుర్ర పక్కకి తిప్పుకున్నాడు భోలే. ఎంటర్టైన్మెంట్ ఎక్కువ ఇవ్వాలని తన భార్య చెప్పగానే నేను పాట బిడ్డగా వచ్చినా.. పాట బిడ్డగానే హౌస్ నుంచి పోతా అంటూ భోలే ఎమోషనల్ అయ్యాడు . ఇక వర్షం పడుతుండగా భోలే, తన భార్య గొడుగులు పట్టుకొని గార్డెన్ ఏరియాలో కాసేపు అందరితో మాట్లాడారు. ఇక భోలే అయితే పాట పాడుతూ వర్షంలో చిందేశాడు. మీ అందరికీ నేను రుణపడి ఉన్నా మిత్రులారా.. అంటూ తన భార్యకి ఓ విషయం చెప్పాడు భోలే. కప్పు కొట్టు అని నువ్వు నన్ను కోరుకో అక్కర్లేదు తెలుసా.. భగవంతుడు ఎవరికి ఉంటే వారికే ఇస్తాడు.. అందరం కష్టపడదాం.. ఇష్టపడదాం.. కప్పు కొడదాం అంటూ తన భార్యకి బైబై చెప్పేశాడు భోలే.

ఎపిసోడ్లో ముందుగా గౌతమ్ తల్లి హౌస్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. గౌతమ్తో పాటు యావర్ కూడా తన కొడుకే అంటూ ఆమె మాట్లాడిన విధానం చూసి ఆడియన్స్ కళ్లు కూడా చమ్మగిల్లాయి. ఇక తర్వాత ప్రియాంక లవర్ శివ కుమార్ హౌస్లోకి వచ్చి ప్రేమతో ముంచెత్తాడు.

ఎన్ని అనుకున్నా.. ఎంత తిట్టుకున్నా.. ఫ్యామిలీ అంటే ఫ్యామిలీనే! ఎందుకంటే కొద్ది రోజులు వారిని చూడకుండా ఉండాలంటేనే మనసు అల్లాడిపోతుంది. వారి మాటలు వినాలని, వారిని మళ్లీ చూడాలని హృదయం తల్లడిల్లిపోతుంది. ఇక అనుకోని అతిథిలా వాళ్లు మన ముందు నిల్చుంటే ఇక నోట మాట రాదు.. కంట నీరు ఆగదు. బిగ్బాస్ లేటెస్ట్ ఎపిసోడ్లో ఇదే జరిగింది. ఫ్యామిలీ వీక్ కావడంతో కంటెస్టెంట్ల కుటుంబ సభ్యులు కొందరూ హౌస్లోకి ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఊహించని సర్ప్రైజ్తో ఒక్కొక్కరూ తెగ ఎమోషనల్ అయిపోయారు. ఈరోజు ఎపిసోడ్లో మొత్తం ముగ్గురు కంటెస్టెంట్ల ఫ్యామిలీ మెంబర్స్ హౌస్లోకి వచ్చారు. ముందుగా శివాజీ పెద్ద కొడుకు కెన్నీ హౌస్లోకి ఎంట్రీ ఇచ్చాడు. అలానే అర్జున్ అంబటి భార్య సురేఖ కూడా వచ్చింది. ఆ తర్వాత అశ్విని తల్లి రమా వచ్చి తన కూతురిని చూసి తల్లడిల్లిపోయారు. ఇలా ఈరోజు ఎపిసోడ్లో ఏం జరిగిందో చూద్దాం.

### కొడుకును హత్తుకొని శివాజీ కన్నీళ్లు

ఈ వారం హౌస్లో ఏం చేయాలనే దానిపై బిగ్బాస్ ఎపిసోడ్ ముందే క్లారిటీ ఇచ్చేశాడు. ఈ వారం అందరినీ ఎంటర్టైన్ చేసేందుకు హౌస్ బీబీ కాలేజ్గా మారుతుంది. ఇక్కడ అందరూ స్టూడెంట్స్గా మారాల్సి ఉంటుంది. మీలో నుంచే కొంతమంది లెక్చరర్లుగా మారి అప్పుడప్పుడు కొన్ని సబ్జెక్ట్స్ టీచ్ చేస్తారు.. ఈ ప్రక్రియలో వీలైనంత ఎక్కువ ఎంటర్టైన్ చేయడం మీ లక్ష్యం.. అంటూ బిగ్బాస్ చెప్పాడు. ఇక తర్వాత కాలేజ్లో అందరూ కాసేపు ఆడి పాడి ఎంటర్టైన్ చేశారు. ఇంతలో శివాజీ ఒకసారి మెడికల్ రూమ్కి రండి.. అంటూ బిగ్బాస్ చెప్పాడు. దీంతో శివాజీ లోపలికి వెళ్లాడు. అక్కడ ముఖానికి మాస్కు..హెడ్ క్యాప్, స్పెట్స్, కోటు అన్నీ వేసుకొని ఒక డాక్టర్ ఉన్నారు. శివాజీ రాగానే హార్ట్ కైసే హే.. అంటూ అడిగారు. అచ్చా హే.. అని శివాజీ చెప్పగానే ఎక్సర్సైజులు చేస్తున్నారా.. బాగా పడుకుంటున్నారా.. అని డాక్టర్ అడిగాడు. దీనికి శివాజీ సమాధానం చెప్పాడు. ఓకే రెండు మూడు రోజుల్లో ఈ పెయిన్ తగ్గిపోతుంది.. అంటూ డాక్టర్ చెప్పగానే థాంక్యూ సార్ అంటూ శివాజీ బయటకి వెళ్లబోయాడు. ఇంతలో నాన్న.. అంటూ డాక్టర్ పిలవడంతో షాకై ఏంటి. అంటూ శివాజీ వెనక్కి తిరిగాడు. ఇంతలో మొత్తం మాస్కు, క్యాప్ అన్నీ తీసి నిల్చోగానే శివాజీ ఒక్కసారిగా ఎమోషనల్ అయిపోయాడు. ఇంతకీ డాక్టర్ వేషంలో వచ్చింది శివాజీ పెద్ద కొడుకు అన్నమాట. ఏడవకు నాన్న వద్దు నాన్న ఏడవకు.. హెల్త్ బాలేనప్పుడు ఏడవకు.. అంటూ తన కొడుకు చెప్పడంతో శివాజీ ముద్దు పెట్టి తెగ మురిసిపోయాడు. భయమేసింది నాన్న మీ చేయి ఇలా అయినప్పుడు.. అని తన కొడుకు చెప్పగానే ఇప్పుడు బానే ఉందిరా.. ఎక్కడొచ్చింది సీటు అని అడిగాడు. యూఏబీ.. అట్లాంటా.. నాన్న అని చెప్పాడు. దీంతో తన కొడుకును తీసుకొని హౌస్లోకి వెళ్లాడు శివాజీ.



రిక్కీ గాడు ఏమంటున్నాడు నా ఆట చూసి ఇక శివాజీ హౌస్లోకి రాగానే ఏయ్ నా కొడుకు వచ్చాడు అంటూ గట్టిగా అరిచాడు. దీంతో హౌస్మేట్స్ అంతా పరిగెత్తుకొని వచ్చారు. శోభా అయితే మాములు హడావిడి చేయలేదు. వామ్మో.. అయ్యో.. అమ్మ.. ఫ్యామిలీ వీక్ వచ్చింది.. హే అంటూ గెంతులేసింది. వీడే డాక్టర్.. కెన్నీ.. అంటూ అందరికీ పరిచయం చేశాడు శివాజీ. ఇక తర్వాత శివాజీ తన కొడుకుతో కూర్చొని కాసేపు మాట్లాడాడు. నువ్వు వస్తావ్ అనుకోలేదు.. తమ్ముడొస్తాడు అనుకున్నా.. అంటే నీకు సిగ్గు కదా.. బానే ఆడుతున్నానా నేను.. మరి రిక్కీ గాడు పోజు కొట్టాడు.. అంటూ శివాజీ అడిగాడు. వాడి గురించి తెలిసిందే కదా నాన్న.. అదే నువ్వు వచ్చే ముందు మళ్లీ కలవడానికి ఛాన్స్ ఉంటుందా లేదా అని నేనే వచ్చాను అంటూ కెన్నీ చెప్పాడు. శివాజీ ఎమోషనల్ అవడంతో నువ్వు ఏడవకు.. ఏడిస్తే అందరూ ఏడుస్తారు ఇంట్లో.. నువ్వు నవ్వితే నవ్వుతారు.. అంటూ తన కొడుకు చెప్పడంతో శివాజీ కంట్రోల్ చేసుకున్నాడు. నువ్వు ఏ విషయమైనా మనసులో పెట్టుకోకు.. అనుకోలేదు అసలు ఎవరూ నువ్వు ఇన్ని రోజులు ఉంటావని అంటూ తన కొడుకు చెప్పాడు.

### ఇది ఒక్కటి గుర్తు పెట్టుకో నాన్న

ఇక తర్వాత ప్రశాంత్ రావడంతో శివాజీ కొడుకు బాగా మాట్లాడాడు. థ్యాంక్స్ అన్నా.. నాన్నని బాగా చూసుకుంటున్నందుకు.. అంటూ కెన్నీ అన్నాడు. ఇక యావర్ అన్న ఇంకా అలిగాడా.. అంటూ శివాజీతో అనగానే లేదు లైన్లోకి వచ్చాడు.. అంటూ యావర్ని పిలిచాడు శివాజీ. థ్యాంక్స్ అన్నా చేతికి దెబ్బ తగిలినప్పుడు మీరు చాలా బాగా చూసుకున్నారు.. ఇంట్లో ఎట్ల చూసుకుంటామో అలానే చూసుకున్నారు.. అంటూ యావర్కి కూడా థ్యాంక్స్ చెప్పాడు కెన్నీ. అయితే ఇక వెళ్లేముందు శివాజీకి ఒక సీక్రెట్ సలహా ఇచ్చాడు వాళ్ల కొడుకు. ఒక్కటేంటంటే అందరినీ నమ్మకు హౌస్లో.. యావర్, ప్రశాంత్ గురించి కాదు.. మిగిలిన వాళ్లు నిన్ను ఎంత రెచ్చగొట్టాలని చూసినా రెచ్చిపోకు.. అంటూ చెప్పాడు. దీంతో శివాజీ అవన్నీ వదిలెయ్.. ఇన్నాళ్లు నేను మీరు చెబితే ఆడానా.. అలానే.. నేను బయటికి వచ్చేటప్పుడు జనం క్లాప్స్ కొడతారు.. అది చాలు నాకు.. అంటూ శివాజీ ఎప్పటిలానే లైట్గా తీసుకున్నాడు. ఇక తర్వాత బిగ్బాస్ చెప్పడంతో శివాజీ కొడుకు అందరికీ బైబై చెప్పి బయటికెళ్లిపోయాడు.



### అర్జున్ భార్య సురేఖ ఎంట్రీ

ఇక కాసేపటికి అర్జున్ అంబటి భార్య సురేఖ హౌస్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక గ్లాస్ డోర్ దగ్గర తన భార్యని చూసిన వెంటనే అర్జున్ పరిగెత్తుకొని వెళ్లాడు. తనని గట్టిగా పట్టుకొని ఎమోషనల్ అయిపోయాడు. మిస్ అయ్యావ్ కదా.. కనిపిస్తుంది.. చాలా మిస్ అయ్యావా.. ఎందుకు డల్గా ఉంటున్నావ్.. అంటూ అర్జున్ను అడిగింది తన భార్య. నువ్వు ఎమోషన్స్ అన్నీ బయటపెట్టు.. నువ్వు స్ట్రాంగ్ ఒక్కటే అని అనుకుంటున్నారు అంతా.. హైడ్ చేస్తే ఎలా ఎమోషన్స్.. హైడ్ చేసుకుంటున్నావ్.. ఏమనుకుంటారో ఏంటో అని.. అంటూ సలహాలు ఇచ్చింది సురేఖ. నువ్వు రియాక్ట్ అయితే చూడాలనుంది.. మార్నింగ్ నుంచి నైట్ వరకు బిగ్బాస్ లైవ్ చూస్తున్నా.. నాకు ఒకటే స్ట్రెస్ నువ్వు రియాక్ట్ అవ్వట్లేదు.. నాకు కోపం వస్తుంది.. నువ్వు రియాక్ట్ అవ్వట్లేదని.. అంటూ సురేఖ ఆ పాయింట్నే పదేపదే చెప్పింది.

### చూపిస్తా ఒకేసారి ఒక వారం

తన భార్య అడిగిన ప్రశ్నలకి అర్జున్ సమాధానమిచ్చాడు. స్టార్టింగ్ కదా అందుకే అని అర్జున్ అనడంతో మనకి ఇంక టైమ్ లేదు.. అందరినీ అబ్జర్వ్ చేశావ్ కదా ఇక కానీ అంటూ సురేఖ ఎంకరేజ్ చేసింది. స్టార్టింగ్యే అన్నీ చూపించకూడదు.. ఒకే వీక్ చూపించాలి.. అంటూ అర్జున్ అన్నాడు. ఇక తర్వాత హౌస్మేట్స్ అందరూ అర్జున్ భార్యని పలకరించారు. అయితే శివాజీ మాత్రం ఓ ఇంట్రెస్టింగ్ విషయం చెప్పాడు. మీ అందరికీ తెలుసా.. ఈమె మా ఊరి అమ్మాయి.. అంటూ శివాజీ అన్నాడు. ఇక బయట ఏం జరుగుతుంది.. అని శోభా అడగడంతో తెలీదు.. గుర్తులేదు.. మర్చిపోయాను.. అంటూ జబర్దస్త్ కౌంటర్ ఇచ్చింది సురేఖ. ఇక తర్వాత అశ్వినిని చూసి మా ఆయన అంటే భయం పోయిందా.. అంటూ సరదాగా అడిగింది.

### హౌస్లో సీమంతం

ఇక తర్వాత అర్జున్తో మాట్లాడుతూ చాలా డల్గా ఉంది ఫేస్.. ఫ్యామిలీని బాగా మిస్ అయింది కనిపిస్తుంది.. ఇంకొక 5 వారాలే కదా.. అంటూ సురేఖ చెబుతూ అర్జున్కి అన్నం తినిపించింది. కానీ కప్పు ఇంపార్టెంట్ బిగిలూ.. అంటూ గుర్తు చేసింది. నైట్ పడుకునేటప్పుడు కదులుతుంది లోపల బేబీ బాగా.. అసలు పడుకోనీయట్లేదు అంటూ సురేఖ చెప్పింది. ఇంతలో సురేఖకి హౌస్లోనే సీమంతం చేసేందుకు బిగ్బాస్ పూలు, పళ్లు, పసుపు, కుంకుమ, మల్లెపూలు, గాజులు అన్నీ పంపించాడు. దీంతో హౌస్లోనే సురేఖకి అందరూ సీమంతం చేశారు. అర్జున్ తన భార్యకి గాజులు తొడుగుతూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఇదంతా చూసి ఇదే లైఫ్.. ఇది లైవ్లో చూసే అదృష్టం నాకు ఇచ్చావ్.. ఐలవ్ యూ బిగ్బాస్.. అంటూ శివాజీ ఆనందపడిపోయాడు.

# ఈ వారం థియేటర్, ఓటీటీల్లో విడుదల కానున్న చిత్రాలు, వెబ్ సీరీస్‌లు

## ఓటీటీ కొత్త రూల్‌తో ఆ సినిమాలపై ఎఫెక్ట్




ఒటీటీ కొత్త రూల్ తో ఆ సినిమాలపై ఎఫెక్ట్ హిట్ అయితే ఒటీటీ కొత్త రూల్ తో ఆ సినిమాలపై ఎఫెక్ట్ సంక్రాంతి రేసులో వచ్చే ఏడాది ఏకంగా ఆరు సినిమాలు రెడీగా ఉన్నాయి. ఈ సినిమాలన్నీ కూడా వేటికవే ప్రత్యేకం. అలాగే ఎవరూ కూడా రిలీజ్ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కచ్చితంగా అనుకున్న డేట్ కి రిలీజ్ చేయడం ఖాయం అని నిర్మాతల నుంచి వినిపిస్తోన్న మాట. నిర్మాతలు ఎందుకు ఇంత కచ్చితంగా ఉన్నారనేది ఎవరికి అర్థం కాని విషయం. ఇదిలా ఉంటే ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థలు నిర్మాతలకి కొత్త రూల్ తో షాక్ ఇచ్చాయి.

సంక్రాంతి సమయంలో వచ్చే సినిమాలు హిట్ అయితే నాలుగు వారల తర్వాత రిలీజ్ చేయడానికి, ఒక వేళ ఫ్లాప్ అయితే మాత్రం రెండు వారాలు పూర్తయిన వెంటనే ఒటీటీలో రిలీజ్ చేయడానికి ఒప్పుకుంటేనే డిజిటల్ రైట్స్ తీసుకుంటాం అని కండిషన్స్ పెట్టాయంట. ఇక తప్పనిసరి పరిస్థితిలో నిర్మాతలు కూడా ఈ కండిషన్ కి ఒకే చెప్పి సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో సినిమా థియేటర్స్ లో రిలీజ్ అయిన 8 వరాల తర్వాత మాత్రమే ఒటీటీలో రిలీజ్ చేయాలని నిర్మాతలు డిమాండ్ ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు ఒటీటీ సంస్థలు పెట్టిన 2 నుంచి 4 వరాల గ్యాప్ కి ఓకే చెప్పేశారు. దీనికి కారణం కూడా ఉంది. ముందే డిజిటల్ ఒప్పందాలు జరిగిన కూడా సినిమా ఫ్లాప్ అయితే అనుకున్న ధర కంటే 30 నుంచి 40 శాతం కట్ చేసి నిర్మాతలకి ఇస్తున్నారంట. ఈ కారణంగానే నిర్మాతలు కూడా సేఫ్ జోన్ లో ఆలోచించి సంక్రాంతి సినిమాల వరకు ఒటీటీ కంపెనీలు పెట్టిన నిబంధనలకి ఒప్పుకున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఒక వేళ ఈ నిబంధన అన్ని సినిమాలకి అమలు చేస్తే మాత్రం కచ్చితంగా థియేటర్స్ లో జరిగే





సినిమా బిజినెస్ మీద ప్రభావం పడుతుంది. ఇప్పటికే ఒటీటీల కారణంగా థియేటర్స్ ఆక్యుపెన్సీ తగ్గిపోయింది. బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే థియేటర్స్ కి ప్రేక్షకులు వెళ్లి సినిమా చూస్తున్నారు. ఎవరేజ్ టాక్ వచ్చిన కూడా ఆ సినిమా బ్రేక్ ఈవెన్ అందుకోవడంలో ఫెయిల్ అవుతోంది. మరి ఈ కొత్త నిబంధన ఫ్యూచర్ లో ఎలాంటి ప్రభావం చూపిస్తుంది అనేది చూడాలి.

### తెలుగులో సంచలన వెబ్‌సిరీస్



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వెబ్ సిరీస్ లలో 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. ఈ సీరీస్ సాధారణ జనాల నుంచి స్టార్ సెలబ్రిటీల వరకు అందరి హృదయాలను కొల్లగొట్టింది. 2011లో మొదటిసారిగా లో ప్రసారమైన ఈ సీరీస్ ఆ తరువాత ఊహించని స్థాయిలో రెస్పాన్స్ అందుకుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ఈ సీరిస్ పేవరేట్ అని పలు ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇక 2019లో సీరీస్ ముగిసింది. 73 ఎపిసోడ్ల రన్ సమయంలో విపరీతమైన ప్రజాదరణ పొందింది. ఇప్పుడు, ఈ ఐకానిక్ సిరీస్ తెలుగులోకి డబ్ చేయబడింది. మొదటి ఎపిసోడ్ నుండి, ఈ ధారావాహిక భారీ ఫాలోయింగ్ను పొందింది, అన్ని వయసుల వారిని ఆకట్టుకుంది. ప్రతీసారి కొత్త సీజన్లను ఆసక్తిగా ఎదురుచూసేలా చేసింది. ఈ సీరీస్ దాని తారాగణం సభ్యులను ఓవర్నైట్ స్టార్డమ్కి కూడా తీసుకువచ్చింది. ఇక ఈ సీరిస్ ను జియో సినిమా తెలుగు లాంగ్వేజ్ లో అందుబాటులోకి తీసుకు వస్తోంది. జియో సినిమా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రసార హక్కులను పొందడం ద్వారా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక వీక్షకులను కూడా ఆకట్టుకోవడానికి,, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నెట్వర్క్, డిజిటల్ కంపెనీలతో చేతులు కలిపింది. ప్రాంతీయ భాషలలో ప్రసిద్ధ షోలను డబ్బింగ్ చేసి జియో సినిమాస్ హాట్ టాపిక్ గా నిలిస్తోంది. ఇక ఇప్పుడు ఈ సంస్థ చేతికి గేమ్ ఆఫ్ థ్రోన్స్.రావడంతో క్రేజ్ మరింత పెరిగింది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' అనేది ఒక ఫాంటసీ, యాక్షన్-అడ్వెంచర్ సీరీస్. ట్రాజెడీ డ్రామాతో పాటు ఇందులో బోల్డ్ కంటెంట్ కూడా హైలెట్ అయ్యింది. ఈ సిరీస్‌లో ఉండే పాత్రలు అలాగే రాజ్యాలు పాలిటిక్స్ ఎన్నో అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా కొన్ని యాక్షన్ సీన్స్ కూడా ఇందులో చాలా హైలెట్‌గా నిలిచాయి. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో భాషలలో వచ్చిన ఈ సిరీస్ ఇప్పుడు తెలుగువారిని ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. తెలుగులో వెబ్ సిరీస్ ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి.

# అమ్మలాంటి మనసున్న అత్తగారు




పాత తరం యాక్టర్ల గురించి ఈ జనరేషన్ వారిలో కొందరికి తెలీకపోవచ్చు. కానీ సూర్యకాంతాన్ని మాత్రం అందరూ గుర్తుపడతారు. పాత సినిమాల్లో గయ్యాళి అత్తగారేనా? అని ఆశ్చర్యంగా గడ్డం కింద చెయ్యి పెట్టుకుని వెంటనే అడుగుతారు. ఈ రోజుల్లో కోడళ్లను చూసి అత్తలు భయపడుతున్నారు కానీ అప్పట్లో కోడళ్లకు అత్తగారంటే హడల్. భయంతో వణికిపోయేవారు. కాస్త ఓవర్ అనిపించవచ్చు కానీ, అత్తగారి పర్మిషన్ లేందే మంచినీళ్లు కూడా తాగేవారు కాదు. అందుకు కారణం సినిమాల్లో సూర్యకాంతాన్ని చూసే అని చెప్పవచ్చు. ఆమె పేరు వింటేనే గుండెల్లో దడ.

సూర్యకాంతమా? ఆమెలాంటి అత్తగారు జన్మజన్మలకూ వద్దురా బాబూ అని కోడళ్లు అనేవాళ్లు. సినిమాల్లో ఆమె గయ్యాళితనం చూసిన వాళ్లెవరూ తమ కూతురికి ఆ పేరు పెట్టుకునేవారు కాదు. ఎవరైనా ఒకామె పబ్లిగ్గా మరో ఆడదానిమీద విరుచుకుపడి కొట్లాడుతుంటే అమ్మో సూర్యకాంతంరా అనేవారు. సినిమాల్లో అంజలీదేవి, సావిత్రి వంటి కోడళ్లను సూర్యకాంతం అత్తగారి ఆరళ్లు పెడుతూ హింసిస్తుంటే చూసి తిట్టనివారూ, శాపనార్థాలు పెట్టనివారూ లేరు. గయ్యాళి అత్తగా సూర్యకాంతం నూటికి వెయ్యి మార్కులు కొట్టేశారు.



## అత్తగారంటే ఆమే

అత్తగారంటే సూర్యకాంతమే. మరొకరు లేరు. ఆ కేరక్టర్ ను అంతబాగా పోషించిన మరో నటీమణి లేదు. ఇప్పటికీ ఆమె ప్లేస్ ను ఎవరూ రీప్లేస్ చేయలేకపోయారు. అత్తగారి పాత్రను అంతలా మాస్టర్ చేసి పారేశారామె. ఒక నటికి ఇంతకంటే ఇంకేం కావాలి? అందుకే అక్టోబర్ మొదటివారంలో చెన్నైలో సూర్యకాంతం శత జయంతి ఉత్సవాలు జరుపుతున్నారు.

## 14వ సంతానం

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని వెంకటకృష్ణరాయపురంలో 1924 అక్టోబర్ 24న సూర్యకాంతం పుట్టారు. కుటుంబ నియంత్రణ పాటించే ఈ రోజుల్లో వారి కుటుంబంలో ఆమె 14వ సంతానమంటే నిజంగా ఆశ్చర్యపోతారు. అంతమంది పుట్టినా బతికినవారు చాలా తక్కువ. పదిమంది పోయాక సూర్యకాంతం బతికి బట్టకట్టారు. చిన్నప్పటి నుంచీ ఆమె బొద్దుగా ఉండేవారు. ఆమె తన అయిదో ఏటనే డ్యాన్స్ నేర్చుకోవడం మొదలెట్టారు. చిన్నప్పుడు సూర్యకాంతం హిందీ సినిమా పోస్టర్లను చూసి ముచ్చట పడేవారు. తన బొమ్మ కూడా అలా సినిమా పోస్టర్లమీద పడాలనే కోరిక కలిగిందామెలో. ఆ కోరిక ఆమెను మద్రాస్ వెళ్లేలా చేసింది.



## చంద్రలేఖలో డాన్సర్ గా

జెమినీ స్టూడియో వారు అప్పట్లో చంద్రలేఖ అనే సినిమా తీసే ప్రయత్నంలో ఉన్నారు. సూర్యకాంతానికి అందులో డాన్స్ చేసే ఛాన్స్ వచ్చింది. లావుగా ఉండే ఆమె డాన్స్ చేయడమేమిటా అనిపించవచ్చు. ఆ వయసులో బొద్దుగా ఉన్నారే కానీ లావుగా లేరామె. సినిమాలో వేసినందుకు 65 రూపాయలు ఇస్తా మన్నారు. అది ఆమెకు నచ్చ లేదు. రెమ్యునరేషన్ పెంచాలంటూ ప్రొడ్యూ సర్‌తో గొడవపడ్డారు. చివరికి నిర్మాత పెంచక, తలవంచక తప్పలేదు. రెమ్యునరేషన్ 75కు పెంచారు. అలా గయ్యాళి పాత్రలకు సూర్యకాంతం శ్రీకారం చుట్టారనవచ్చు. అయితే నిజ జీవితంలో ఆమెను చూసినవారెవరూ సూర్యకాంతం గయ్యాళి అంటే అస్సలు నమ్మలేదు. ఇంత మంచి మనిషా అనిపించుకున్నారు.

## మొదటిపాత్ర

నటిగా నారద నారది సినిమాలో సూర్యకాంతానికి మొదటి అవకాశం వచ్చింది. కానీ అది చిన్న కేరక్టర్. సూర్యకాంతానికి తృప్తి నీయలేదు. మంచి అవకాశాలకోసం బొంబాయి వెళ్లాలని కలలు కన్నారు. జెమినీవాళ్లేమో డాన్సర్ రోల్స్ తప్ప వేరే పాత్రలు ఇవ్వడం లేదు. అది నచ్చక ఆమె ఆ ఉద్యోగాన్ని వదిలేశారు. (సినిమాలు స్టార్టయిన తొలిరోజుల్లో ఆర్టిస్టులకు ఇప్పటిలా కోట్లు, లక్షలు ఇచ్చేవారు కాదు. మిగతా ఉద్యోగాల్లో మాదిరే నెల జీతాలిచ్చేవారు). బొంబాయి వెళ్లాలన్నా చేతిలో డబ్బులేక ఆగిపోయారు.

తర్వాత కొంతకాలానికి గృహప్రవేశం సినిమాలో కాస్త మంచి పాత్రే లభించింది. కానీ ఆమె డ్రీమ్ హీరోయిన్ కావాలని. సూర్యకాంతానికి ఆ అవకాశం సౌదామిని సినిమాలో వచ్చింది. కానీ వచ్చినట్టు వచ్చి ఆ ఛాన్స్ మిస్సయింది. అదీ మంచికే జరిగిందనవచ్చు. ఆమె మరో పాత్రలో రాణించాలని దేవుడు రాసిపెట్టి ఉన్నాడు. కాబట్టే ఆ ఛాన్స్ తప్పిపోయిందేమో. సరిగ్గా హీరోయిన్ ఛాన్స్ వచ్చిన టైంలోనే సూర్యకాంతం కారు ప్రమాదంలో గాయపడ్డారు. ముఖానికి దెబ్బ తగిలింది.

## అత్తావతారం

దశాబ్దాలుగా ఆంధ్ర దేశమంతటా అత్తగారుగా పేరు తెచ్చుకొని, గయ్యాళి అత్తగారుగా నిలిచిపోయిన సూర్యకాంతం సంసారం సినిమాలో మొదటిసారి ఆ పాత్రలో నటించారు. కోడలిని రాచిరంపాన పెట్టే ఆ కేరక్టర్ లో సూర్యకాంతం తనకు తానే సాటి అనిపించుకున్నారు. ఆ పాత్రలో తనకు తిరుగులేదని ఆ తర్వాత నిరూపించుకున్నారు.

## హీరోయిన్ ఛాన్స్ వద్దన్న అత్తగారు

సూర్యకాంతం కలలు కన్న హీరోయిన్ ఛాన్స్ మరోసారి ఆమెకు వచ్చింది. అదెలాగంటే ఓ నిర్మాత బొంబాయిలో తీసే సినిమాలో హీరోయిన్ గా తీసుకున్న అమ్మాయిని కొన్ని కారణాలవల్ల తీసేశారు. ఆ రోల్ ను సూర్యకాంతానికి ఆఫర్ చేశారు. కానీ ఈసారి సూర్యకాంతమే నిరాకరించారు. ఆ పాత్రకు మొదట ఒకరిని ఎంచుకున్నారు. ఆ స్థానంలో వారిని బాధపెడుతూ నేను నటించలేను. నటించినా ఆ బాధను మరచిపోలేను అన్నారామె. హీరోయిన్ ఛాన్స్ కోసం నానాపాట్లూ పడుతున్న ఈ రోజుల్లో అలా వచ్చిన ఛాన్స్ ను వదులుకునే వాళ్లున్నారా చెప్పండి.

## నాగయ్యను క్షమించమన్న సూర్యకాంతం

సూర్యకాంతం సినిమాల్లోకి వచ్చే నాటికే చిత్తూరు వి. నాగయ్యగారు సీనియర్ హీరో. అక్కినేని, ఎన్.టి. రామారావు కంటే ముందే ఆయన హీరో కేరక్టర్లు వేశారు. ఓ సినిమాలో నాగయ్య, సూర్యకాంతం నటించారు. షూటింగ్ లో ఓ సీన్ లో సూర్యకాంతం నాగయ్యను తిట్టాల్సి వచ్చింది. సీనయిపోయాక సూర్యకాంతం కళ్లనీళ్లు పెట్టుకొని నాగయ్య గారి కాళ్లమీద పడి క్షమించమని వేడుకున్నారు. సీనులో తిట్టినందుకు బాధపడుతున్నానని అన్నారు. నాగయ్యగారు ఆమెను లేవదీసి అదేమిటి తల్లీ. ఇది సినిమా. నా పాత్రను తిట్టావు కానీ, నన్ను కాదుకదా. అలా బాధపడకమ్మా అని ఓదార్చారు.





## ఇంటి నుంచి తెచ్చి

ఈ కాలం వాళ్లకు తెలీదు కానీ ఆ రోజుల్లో పల్లెటూళ్లలో చద్దన్నాలు తినేవాళ్లు. అప్పట్లో ఉమ్మడి కుటుంబాలుండేవి. అంటే కొడుకులు, కోడళ్లు, వాళ్ల పిల్లలు, ఇంట్లో పెళ్లికాని పిల్లలు అందరూ కలిసి ఒకే ఇంట్లో ఉండేవారు. ఇంట్లో బామ్మో, అమ్మమ్మో పొద్దున్నే పిల్లలందరినీ చుట్టూతా కూచోబెట్టుకొని చద్దన్నం కలిపి ఇంతింత ముద్దలు చేసి పెట్టేది. నాయనమ్మ చేత్తో పెట్టిన చద్దన్నం ముద్దలు మనవలు, మనవరాళ్లు చాలా ఇష్టంగా తినేవాళ్లు. ఆ సీన్లు ఇప్పుడు లేవు.

సూర్యకాంతానికి కూడా అదే అలవాటు వచ్చింది. ఆమెతో షూటింగ్ ఉండే రోజు యూనిట్లో ఎవరూ భోజనానికి తడుముకోనక్కర్లేదు. ఆమె ఇంట్లో స్వయంగా వండి, పెద్ద పెద్ద క్యారియర్లలో తెచ్చి అందరికీ భోజనం పెట్టేవారు. ఇంటి నుంచి తెచ్చిన పులిహోర, పొంగలి, రకరకాల స్వీట్లను సూర్యకాంతం అందరికీ పంచిపెట్టేవారు. నోరూరించే ఆమె చేతి వంటకాలను అందరూ ఇష్టంగా తినేవారు. ఆమె అందరికీ అన్నం పెట్టే అన్నపూర్ణమ్మే అయ్యారు. సినిమాల్లో పరమ గయ్యాళిగా, కోడలిని రాచి రంపాన పెట్టే అత్తగారిగా నటించిన సూర్యకాంతం నిజ జీవితంలో మనసున్న మనిషి.

# జపాన్‌లో చాలా సర్‌ప్రైజింగ్ రోల్ చేశాను

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

హీరో కార్తి తన 25వ చిత్రం జపాన్ తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా నవంబర్ 10న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ విలేకరుల సమావేశంలో జపాన్ విశేషాలని పంచుకున్నారు.

**దర్శకుడు రాజు మురుగన్ జపాన్ కథ చెప్పినవుడు మీకు ఎక్సయిటింగా అనిపించిన అంశాలు ఏమిటి ?**

రాజు మురుగన్ చాలా వైవిధ్యమైన దర్శకుడు. తన ప్రతి సినిమా డిఫరెంట్ గా వుంటుంది. కార్తి గారు, డ్రీమ్ వారియర్ పిక్చర్స్, డీవోపీ రవి వర్మన్, జీవి ప్రకాష్ కుమార్ మ్యూజిక్.. ఇలా జపాన్ టీం చాలా పెద్దది. జపాన్ కథ, పాత్ర చాలా యూనిక్. ఇలాంటి కథని గతంలో వినలేదు. ఇలాంటి సినిమాని చూడడానికి ఆడియన్ గా కూడా చాలా ఆసక్తి చూపిస్తాను.

**కార్తి గారితో నటించడం ఎలా అనిపించింది ?**

కార్తి గారు అద్భుతమైన నటుడు. తను టీం ప్లేయర్. ఏదైనా సన్నివేశం చేసే ముందు చర్చించుకునే వాళ్ళం. ఆఫ్ స్క్రీన్ కార్తి గారు గ్రేట్ హ్యూమన్ బీయింగ్. ఇది కార్తి గారికి 25వ చిత్రం. ఆయనతో పని చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఆయన చాలా కేర్ తీసుకుంటారు. చాలా సపోర్ట్ చేస్తారు. కార్తి గారు గ్రేట్ కో స్టార్.

**'జపాన్' లో ప్రేక్షకులని అలరించే యూనిక్ ఎలిమెంట్స్ ఏమిటి ?**

ట్రైలర్ టీజర్ చూస్తూనే జపాన్ ఒక యూనిక్ సినిమా అని అర్థమైపోతుంది.





జపాన్ చాలా డిఫరెంట్ మూవీ. కార్తి గారే కాదు ఇలాంటి పాత్రని గతంలో ఎవరూ చేయలేదు. జపాన్ దీపావళికి పర్ఫెక్ట్ ఫిల్మ్. ఇది గొప్ప థియేటర్స్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రం. తప్పకుండా అందరూ థియేటర్స్ లోనే చూడాలి. జపాన్ చాలా క్రేజీగా వుంటుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు.

**జపాన్ లో మీ పాత్ర ఎలా ఉండబోతుంది ?**

'జపాన్' లో నా పాత్ర ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ గా వుంటుంది. దాని గురించి ఇప్పుడే ఎక్కువగా రివిల్ చేయకూడదు. ఇందులో నటిగా కనిపిస్తాను. నా పాత్ర జపాన్ జీ0శ్వవితంలో కీలకంగా వుంటుంది. కార్తి, నా పాత్రకు మధ్య చాలా ఆసక్తికరమైన ట్రాక్ వుంటుంది. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

**జీవి ప్రకాష్ గారి మ్యూజిక్ గురించి ?**

జపాన్ నేపథ్య సంగీతం అద్భుతంగా వుంటుంది. థియేటర్ లో గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. పాటలు కూడా చాలా యూనిక్ గా వుంటాయి. కథకు తగ్గట్టే మ్యూజిక్ చాలా డిఫరెంట్ గా వుంటుంది.

**ఎస్ఆర్ ప్రభు గారి నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది ?**

ఎస్ఆర్ ప్రభు గారు సినిమాపట్ల చాలా ప్యాషన్ వున్న ప్రొడ్యూసర్. జపాన్ కోసం బెస్ట్ టీం ఇచ్చారు. కార్తి, రాజమురన్, రవి వర్మన్, జీవీ.. ఇలా అద్భుతమైన టీంతో పని చేశాం. కేరళ, కాశ్మీర్, చెన్నై.. ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్ లో షూట్ చేశాం. ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు. అలాగే చెన్నై, హైదరాబాద్, కేరళ, దుబాయ్ ఇలా అన్ని చోట్ల అద్భుతంగా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. నేను పని చేసిన బెస్ట్ ప్రొడ్యూసర్స్ లో ప్రభు గారు ఒకరు.



**ఇందులో సునీల్ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా ?**

జపాన్ లో సునీల్ గారితో సీన్స్ వున్నాయి. సునీల్ గారు నా ఫేవరెట్ యాక్టర్. సునీల్ గారితో ఇంతకుముందు ఊర్వశివో రాక్షసివో సినిమా కోసం కలిసి పని చేశాను. తను చాలా వైవిధ్యమైన నటుడు. పుష్పలో అద్భుతమైన పాత్ర చేశారు. జపాన్ లో కూడా ఆయన పాత్ర చాలా బావుంటుంది.

**మీరు ఎలాంటి పాత్రలు చేయాలని కోరుకుంటారు ?**

నాకు డ్రీం రోల్స్ అంటూ ఏమీ లేవు. ప్రేక్షకులు ఇష్టపడే పాత్రలు చేయాలని వుంటుంది. అలాంటి మంచి పాత్రలు, కథలు రావాలని కోరుకుంటాను.

**ఆల్ ది బెస్ట్**

థాంక్స్




# కన్నప్ప కోసం అంత దూరమా




సినిమా ఇండస్ట్రీలో నటీ నటులు మరియు సాంకేతిక నిపుణులు అందరికి కూడా డ్రీమ్ ప్రాజెక్ట్ లు ఉంటాయి. చాలా మందికి ఆ డ్రీమ్ ప్రాజెక్ట్ చేసే అవకాశం రాకుండానే రిటైర్డ్ అవుతారు. కానీ కొద్ది మంది మాత్రం తమ కలను సాకారం చేసుకుంటారు. అందులో మంచు విష్ణు కూడా ఒకరిగా నిలువబోతున్నట్లుగా ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా మంచు విష్ణు భక్త కన్నప్ప సినిమా ను చేయాలని ఆశ పడుతున్నాడు. ఆయన కెరీర్ ఆరంభించిన తర్వాత కొన్ని సంవత్సరాలకు భక్త కన్నప్ప సినిమా గురించి కలలు కనడం మొదలు పెట్టాడట. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ప్రాజెక్ట్ గురించి కొన్ని వందల మందితో చర్చలు జరిపిన మంచు విష్ణు ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. మంచు వారి కన్నప్ప సినిమా లో ప్రభాస్, సూపర్ స్టార్ మోహన్ లాల్ తో పాటు ఇంకా ఎంతో మంది ప్రముఖ స్టార్స్ కనిపించబోతున్నారు. నటీ నటుల విషయం పక్కన పెడితే ఈ సినిమా కోసం మంచు విష్ణు న్యూజిలాండ్ లో ఒక భారీ షెడ్యూల్ ను ప్లాన్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. భారీగా ఖర్చు చేసి మరీ ఆ షెడ్యూల్ లో కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తారట. కన్నప్ప సినిమా కోసం న్యూజిలాండ్ వరకు వెళ్లాల్సిన అవసరం ఏంటి అంటూ కొందరు ప్రశ్నిస్తూ ఉన్నారు. అయితే అసలు విషయం ఏంటంటే కన్నప్ప సినిమాను ఎక్కువగా ప్రకృతి సౌందర్యం మధ్య చిత్రీకరించాల్సి ఉంటుంది. అడవులకు సంబంధించిన అందమైన లొకేషన్స్ కేవలం న్యూజిలాండ్ లో మాత్రమే దొరుకుతాయని మంచు విష్ణు భావిస్తున్నాడట. అంతర్జాతీయ స్థాయి టెక్నీషియన్స్ తో ఈ సినిమా లోని సన్నివేశాలను అత్యంత సుందరంగా చిత్రీకరించాలని మంచు విష్ణు ఆశ పడుతున్నారు. అందుకే అంత దూరం వెళ్లేందుకు కూడా రెడీ అవుతున్నాడు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. మొత్తానికి మంచు విష్ణు గత సినిమాల ఫలితాలను గురించి పట్టించుకోకుండా ఈ సినిమా ను భారీ ఎత్తున ఖర్చు చేసి స్వయంగా నిర్మిస్తూ నటించబోతున్నాడు. గత సినిమాల ఫలితాలను మర్చి పోయే విధంగా కన్నప్ప సక్సెస్ అయ్యేనా చూడాలి.

# అతనైతే 10కోట్లా

నందమూరి బాలకృష్ణ దసరాకు భగవంత్ కేసరి సినిమాతో మరొక మంచి సక్సెస్ అందుకొని ఇప్పుడు తన 109 సినిమాలో స్టార్ చేశాడు. బాబీ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఈ సినిమా ఎప్పుడో అనౌన్స్ చేశారు. అయితే స్క్రిప్ట్ పనులతో పాటు ప్రీ ప్రొడక్షన్ల కోసం కాస్త ఎక్కువ సమయం తీసుకున్న దర్శకుడు బాబి మొత్తానికి నేడు సినిమా రెగ్యులర్ షూటింగ్ అయితే స్టార్ట్ చేశాడు. ఇక ఏ మాత్రం గ్యాప్ ఇవ్వకుండా దాదాపు మూడు వారాల పాటు మొదటి షెడ్యూల్ ను కొనసాగించాలని అనుకుంటు న్నారు. అయితే ఇంకా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని విషయాలపై తుది నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే విషయంలో కూడా చిత్ర యూనిట్ క్లారిటీ ఇవ్వలేదు. ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్ ఫార్చ్యూన్ ఫోర్ సంయుక్తంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే మ్యూజిక్ డైరెక్టర్ గా ఎవరిని సెలెక్ట్ చేయాలి అనే విషయంలో చిత్ర యూనిట్ సభ్యులు ఇంకా ఆలోచిస్తూనే ఉన్నారు. అయితే లిస్టులో మాత్రం మొదట అనిరుద్ రవిచందర్ ను అనుకున్నారు. కానీ అతను ప్రస్తుతం ఒక సినిమాకు 10 కోట్ల రేంజ్ లో పారిపోషకం డిమాండ్ చేస్తున్నాడు. అంటే ఈ సినిమా దర్శకుడు బాబీ కంటే అతడికే ఎక్కువ రెమ్యూనరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక మరొక ఆప్షన్ గా దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేవి చాలా బిజీగానే ఉన్నప్పటికీ మిగతా ఆఫర్లను కూడా రిజెక్ట్ చేయడం లేదు. మంచి సినిమాలు వస్తే చేయడానికి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. ఇక దేవిశ్రీప్రసాద్ రెమ్యునరేషన్ ప్రస్తుతం ఐదు కోట్ల రేంజ్ లో అయితే నడుస్తుంది. డీల్ కుదిరితే దేవిని ఫిక్స్ చేసే అవకాశం ఉంది. అంతే కాకుండా డైరెక్టర్ కాంబినేషన్ లో దేవి గతంలో మంచి మ్యూజిక్ అందించాడు. వాల్తేరు వీరయ్యకు కూడా డిఎస్పి మ్యూజిక్ ఇచ్చాడు. ఇక బాలయ్య బాబు లెజెండ్ సినిమాకు దేవి వర్క్ చేసిన విషయం తెలిసిందే. మరి ఫైనల్ గా 109 సినిమాకు ఏ మ్యూజిక్ డైరెక్టర్ ఫిక్స్ అవుతాడో చూడాలి.






# వైజాగ్.. విజయవాడలో సేనాపతి వేట!

విశ్వనటుడు కమల్ హాసన్-శంకర్ కాంబినేషన్లో భారీ అంచనాల మధ్య 'భారతీయుడు-2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు స్కైని టచ్ చేసేలా చేసాయి. కమల్ సేనిపతి లుక్..నాటి సేనాపతికి ఏమాత్రం తీసిపో లేదు. లుక్ తోనే సినిమాకి సగం హైప్ వచ్చేసింది. అటుపై స్టోరీతో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారు? అన్నది తర్వాత సంగతి. తాజాగా ఈసినిమా నుంచి ఓ వర్కింగ్ స్టిల్ ని శంకర్ అభిమానులతో పంచుకున్నారు. సెట్స్ లో శంకర్-కమల్ హాసన్ సీన్ వివరిస్తోన్న సమయంలో తీసిన పిక్ ఇది. ఇందులో సేనాపతి లుక్ లో కమల్ కనిపిస్తున్నారు. తెల్ల పంచె.. చొక్కా.. భుజాన టవల్ ధరించి.. హ్యాండ్ బటన్ పెట్టుకుంటోన్న సమయంలో తీసిన పిక్ ఇది. ఆ పక్కనే శంకర్ సీన్ వివరి స్తున్నారు. ఈ ఫోటోని ఉద్దేశించి శంకర్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ కూడా పెట్టారు. సేనాపతిని తిరిగి తీసుకురావడానికి మీతో మళ్లీ పనిచేసే అవకాశం రావడం అద్భు తంగా ఉంది. మీరు మమ్మల్ని అలరిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను' అని రాసుకొచ్చారు. కమల్ హాసన్ గురించి శంకర్ ఈ మధ్య కాలంలో చేసిన ఒకే ఒక్క ట్వీట్ ఇది. ఇటీవల కమల్ హాసన్ పలు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. కానీ వాటి వేటిని ఉద్దేశించి శంకర్ ఎలాంటి కామెంట్ చేయలేదు. చాలా గ్యాప్ తర్వాత సేనాపతి లుక్ పట్ల తానెంత ఎగ్జైట్ మెంట్ కి గురవుతున్నారు? అన్నది పోస్ట్ ని బట్టి తెలుస్తుంది. ఇక ఈ సినిమా కొత్త షెడ్యూల్ వచ్చే వారం నుంచి మొదలు కానుంది. ఈ షెడ్యూల్ ఏపీలో జరగడం విశేషం. విజయవాడ.. విశాఖపట్టణం ప్రాంతాల్లో రెండు వారాల పాటు ఈ షెడ్యూల్ జరగనుంది. ఇందులో కీలక సన్నివేశాలు తెలుస్తోంది. కమల్ పాటు ప్రధాన పాత్రధారులంతా షెడ్యూల్‌లో భాగం కానున్నారు. ఏడాది చివరకల్లా షూటింగ్ పూర్తిచేయనున్నట్లు తెలుస్తోంది. మిగతా పనులు కూడా పూర్తిచేసి వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.



# పవన్ సినిమా.. రెండు అబద్ధాలే!



పవన్ సినిమా.. రెండు అబద్ధాలే! మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఆగిపోయింది అంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో గట్టిగానే గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే విషయం గురించి చిత్ర నిర్మాణ సంస్థ అలాగే దర్శకుడు కూడా మొదటగా పట్టించుకోలేదు. దీంతో గాసిప్స్ డోస్ మరింత పెరిగింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన ఆయన చేస్తున్న ప్రాజెక్టులు కూడా ఇప్పట్లో పూర్తయ్యేలా లేవు అని విధంగా కొత్త వార్తలు వుట్టుకొచ్చాయి. అలాగే దర్శకులు కూడా మరొక ప్రాజెక్టును మొదలుపెట్టేలా ఆలోచనలు చేస్తున్నారు అని కూడా టాక్ వచ్చిన విషయం తెలిసిందే. హరీష్ శంకర్ అయితే మరొక హీరోను లైన్ లో పెట్టేసారు అని త్వరలోనే ఆ ప్రాజెక్టు మొదలవుతుంది అని కూడా వార్తలు అయితే అల్లేస్తున్నారు. ఇక వెంటనే ఈ విషయంపై హరీష్ శంకర్ క్లారిటీ ఇవ్వక తప్పలేదు. పవన్ కళ్యాణ్ తో చేస్తున్న భగత్ సింగ్ సినిమా ఆగిపోయింది అని దర్శకుడు హరీష్ రవితేజను లైన్‌లో పెట్టి కొత్త ప్రాజెక్టులు మొదలుపెట్టబోతున్నట్లుగా ఫేక్ న్యూస్ రావడంతో హరీష్ ఈ విధంగా క్లారిటీ ఇచ్చారు. వచ్చిన రెండు వార్తలలో కూడా నిజం కాదు అని.. ఇవే తగ్గించుకుంటే మంచిది అంటూ తప్పుడు వార్తలకు ఒక ఝలక్ ఇచ్చారు. మొత్తానికి దర్శకుడు హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ సినిమా ఆగిపోలేదు అని ఫ్యాన్స్ కు మంచి అప్డేట్ అయితే ఇచ్చాడు. అలాగే రవితేజతో కొత్త ప్రాజెక్టు మొదలవుతుంది అనే విషయంలో నిజం లేదని కూడా వివరణ ఇచ్చేశారు. ఇక పవన్ కళ్యాణ్ భగత్ సింగ్ సినిమా ఎప్పుడు మొదలవుతుంది అనే విషయంలో మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ప్రస్తుతం లిస్టులో ఉన్న సినిమాల్లో ఇది కూడా ఎప్పుడో పూర్తవ్వాలి. మరోవైపు యువ దర్శకుడు సుజిత్ తో చేస్తున్నాడు. క్రిష్ దర్శకత్వంలో హరిహర వీలమల్లు కూడా వెయిటింగ్ లిస్టులో ఉంది. మరోవైపు సురేందర్ రెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కోసం కథను సిద్ధం చేస్తున్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పొలిటికల్ వాతావరణం లో చాలా బిజీగా ఉన్నాడు. మరి రాబోయే రోజుల్లో ఏ సినిమాను ముందుగా ఫినిష్ చేస్తారో చూడాలి.

# తరుణ్ భాస్కర్.. కొంతమందికోసమేనా?

తరుణ్ భాస్కర్.. కొంతమందికోసమేనా? పెళ్లి చూపులు సినిమాతో దర్శకుడిగా అందరి దృష్టిని ఆకర్షించిన తరుణ్ భాస్కర్ తన రెండో సినిమా కోసం ఏకంగా మూడేళ్ళు గ్యాప్ తీసుకున్నారు. ఆ చిత్రం కూడా అందరూ కొత్తవాళ్లతోనే చేసి హిట్ కొట్టాడు. మూడో సినిమా కోసం ఏకంగా ఐదేళ్ళ గ్యాప్ తీసుకొని కీడాకోలా అనే చిన్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా కూడా బాగుందనే టాక్ వచ్చిన ఒక వర్గానికి మాత్రమే పరిమితం అయ్యింది. ఈ సినిమాలో కూడా అందరూ కొత్తవాళ్ళనే తరుణ్ భాస్కర్ తీసుకున్నాడు. తాను కూడా



ఒక లీడ్ రోల్ చేశాడు. కంప్లీట్ హైదరాబాదీ స్టైల్ లోనే ఈ సినిమా ఉంటుంది. తరుణ్ భాస్కర్ చేసిన మూడు సినిమాలు కూడా కేవలం నైజాం ఏరియా, ఓవర్సీస్ ఆడియన్స్ కి మాత్రమే రీచ్ అవుతున్నాయి. మిగిలిన వారికి పెద్దగా కనెక్ట్ కావడం లేదు. ఆ ప్రాంతాలలో ఆశించిన సక్సెస్ రేట్ రావడం లేదు. పెళ్లి చూపులు అయితే రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యింది. తరువాత చేసిన రెండు సినిమాలు లిమిటెడ్ ఆడియన్స్ కి మాత్రమే రీచ్ అయ్యాయి. డైరెక్టర్ గా మంచి టాలెంటెడ్ అనే ప్రశంసలు అందుకుంటున్నాడు తరుణ్ భాస్కర్ మాత్రం ఒక లిమిటెడ్ ప్రేక్షకులని టార్గెట్ చేసుకొని సినిమాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నాడు. బియాండ్ ది లైన్ వచ్చి కథలు చెప్పే సత్తా ఉన్నా కూడా ఎందుకో ప్రయత్నం చేయడం లేదనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. అలాగే సినిమా సినిమాకి సుదీర్ఘ గ్యాప్ తీసుకుంటున్నాడు. మూడు సినిమాల తర్వాత కూడా తరుణ్ భాస్కర్ సినిమాల మార్కెట్ వేల్యూ 5 కోట్లకి దాటలేదు ఇప్పటికైనా తరుణ్ భాస్కర్ గేర్ మార్చి కాస్తా ఫేమ్ ఉన్న హీరోలతో పాన్ ఇండియా లెవల్‌లో కాకపోయినా టాలీవుడ్ లో మినిమామ్ రీచ్ అయ్యే కథలు ఎంపిక చేసుకొని సినిమాలు చేయాలని సినీ విశ్లేషకులు కోరుతున్నారు. కొత్తదనం కోసం ట్రై చేయడం తప్పుకాదు కాని, దాని కోసం తనకున్న మార్కెట్ పరిధిని తగ్గించుకోవడం కరెక్ట్ కాదని ట్రేడ్ పండితుల మాట. తరుణ్ భాస్కర్ కరెక్ట్‌గా దృష్టి పెడితే డార్క్ కామెడీతో ప్రపంచ వ్యాప్తంగా రీచ్ అయ్యే కంటెంట్ లని తయారు చేయగలడనే అతనిని అభిమానించే ఆడియన్స్ కూడా బలంగా నమ్ముతున్నారు. మరి ఆ దిశలో నెక్ట్స సినిమాలు ట్రై చేస్తాడా లేదా అనేది చూడాలి.

# పాన్ వరల్డ్ కోసం.. కనెక్షన్లు పెంచుతున్న రాజమౌళి!

అయితే పాన్ వరల్డ్ కోసం.. కనెక్షన్లు పెంచుతున్న రాజమౌళి! రాజమౌళి ప్రతి సినిమా కూడా ఒక దానికి మించి మరొకటి ఉండేలా జాగ్రత్తగా తీసుకుంటూ వెళుతున్నాడు. ఒకప్పుడు ఒక పెద్ద సినిమా చేసిన తర్వాత మళ్ళీ వెంటనే మరొక చిన్న సినిమా చేసి తనపై ఉన్న అంచనాలను కాస్త తగ్గిస్తూ వచ్చిన రాజమౌళి బాహుబలి తర్వాత మాత్రం ఆ ఫార్ములాను తీసి పక్కన పెట్టేసాడు. ఈ రోజుల్లో జనాల అంచనాలను తగ్గించడం అనేది అంత సాధారణమైన విషయం కాదని ఆయనకు అర్థం అయిపోయింది. అంతేకాకుండా గ్రాండ్ లెవెల్ భారీ విజువల్స్ ఉండే సినిమాలు తీసే అవకాశం ఎక్కువగా ఉన్నప్పుడు చిన్న సైజు సినిమాలు చేయడం టైం వేస్ట్ అని విషయం ఆయనకు బాగా అర్థమైంది. ఇక బాహుబలి తర్వాత సినిమాతో హాలీవుడ్ దిగజాల ప్రశంసలు పొందిన రాజమౌళి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది సిని ప్రియులను ఆకట్టుకున్నాడు. అయితే ఇప్పుడు మహేష్ బాబుతో చేయబోయే సినిమా కూడా నెవ్వర్ బిఫోర్ అనేలా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇక షూటింగ్ వచ్చే ఏడాది సమ్మర్లోనే మొదలు పెట్టాలని ఆలోచనలో ఉన్నారు. అయితే ప్రాజెక్ట్ ను పాన్ వరల్డ్ సినిమాగా తెరపైకి తీసుకురావడానికి జక్కన్న గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే కొన్ని ఇంట ర్నేషనల్ లెవెల్లో గుర్తింపు అందుకున్నటువంటి గ్రాఫిక్స్ సంస్థలతో చేతులు కలిపాడు. వారితో ఒక పర్ఫెక్ట్ డీల్ కూడా సెట్ అయినట్లు తెలు స్తోంది. అయితే ఈ ప్రాజెక్టును కోసం కేవలం హాలీవుడ్ టెక్నీషియన్స్ పనిచేస్తే సరిపోదు ముఖ్యంగా సినిమాను పాన్ వరల్డ్ రేంజ్ లో విడుదల చేసే కెపాసిటీ కూడా ఉండాలి. అందు కోసం ఆయన కొన్ని కూడా ఇంట ర్నేషనల్ ప్రొడక్షన్ హౌస్‌లతో కనెక్షన్లు పెంచుకుంటున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్లో బిగ్ బడ్జెట్ సినిమాలను నిర్మించిన సంస్థలతో ఇదివరకే మాట్లాడిన రాజమౌళి సినిమా నిర్మాణంలో కూడా ఒక భాగంగా చేసుకునే అవకాశం తెలుస్తోంది. అయితే బడ్జెట్లో వారికి ఎక్కువగా షేర్ ఉండకపోయిన కూడా సినిమా రిలీజ్ సమయానికి మాత్రం బడా సంస్థలు సహాయం ఉండాలని ఫిక్స్ అయ్యారు. మహేష్ సినిమా కోసం ప్రపంచ స్థాయిలో రాజమౌళి బలమైన దారులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే పూర్తి బౌండెడ్ స్క్రిప్ట్ సిద్ధం చేయబోతున్న రాజమౌళి గ్రాండ్ అఫీషియల్ అనౌన్స్మెంట్ తో షూటింగ్ స్టార్ట్ చేసే అవకాశం ఉంది. చూడాలి మరి ఈ సినిమాతో రాజమౌళి ప్రపంచ స్థాయిలో ఎంత వరకు ఇండియన్ సినిమాను నిలబెడతాడో.



# జక్కన్నతో సెంథిల్.. ఎందుకు చేయడం లేదంటే..

అది పూర్తయిన తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారనేది క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం మూవీ చేస్తున్నారు. ఈ సినిమా కంప్లీట్ అయిన తర్వాత పూర్తిగా జక్కన్న ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నారు.బాహుబలి సిరీస్, ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలకి ఆయనే వర్క్ చేశారు. రాజమౌళి సినిమాలతోనే సెంథిల్ స్టార్ సినిమాటోగ్రాఫర్‌గా మారారు కూడా. అయితే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాకి మాత్రం జక్కన్న ఇంకో సినిమాటోగ్రాఫర్ ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. పిఎస్ వినోద్ ని ఆయన కన్ఫర్మ్ చేసారంట. పంజా, ధృవ, అల వైకుంఠపురంలో, అరవింద సమేత సినిమాలకి పిఎస్ వినోద్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. ఇప్పుడు జక్కన్నతో సినిమా చేసే అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. సూపర్ స్టార్ తో చేయబోయే మూవీ పాన్ వరల్డ్ రేంజ్‌లో తెరకెక్కనుంది. కచ్చితంగా ఆర్‌ఆర్‌ఆర్‌ని మించి హాలీవుడ్ స్టాండర్డ్సులోనే జక్కన్న ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించబోతున్నారు. అంటే కచ్చితంగా పిఎస్ వినోద్ ని కచ్చితంగా ఈ మూవీ స్టార్ సినిమాటోగ్రాఫర్‌గా మార్చేసే అవకాశం కనిపిస్తోంది. రెగ్యులర్ గా జక్కన్నతో చేసే సెంథిల్ కుమార్ డైరెక్టర్ గా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కారణంగానే ఆయన తప్పుకోవడంతో జక్కన్న సెకండ్ ఛాయస్ గా పిఎస్ వినోద్ ని ఎంపిక చేశారు. ప్రస్తుతం ఇతను గుంటూరు కారం సినిమాకి వర్క్ చేస్తున్నారు. పిఎస్ వినోద్, త్రివిక్రమ్ ఫేవరేట్ కెమెరామెన్ గా ఉన్నారు. ఆయన సినిమాలకి వరుసగా చేస్తున్నారు. గుంటూరు కారం కూడా ముందు వేరొక సినిమాటోగ్రాఫర్ తో చేసిన మళ్ళీ చేంజ్ చేసి పిఎస్ వినోద్ ని త్రివిక్రమ్ ఖరారు చేశారు. జక్కన్నతో పిఎస్ వినోద్ జర్నీ ఎలా ఉండబోతోందనేది 29 తో తేలిపోనుంది.


సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 10 నవంబర్ 2023

# స్టార్ క్రికెటర్ మతి పోగెట్టుతుంది

బాలీవుడ్ స్టార్ నటుడు సునీల్ శెట్టి కుమార్తె అతియా శెట్టి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. సినిమాలతో కంటే కూడా ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా మరియు క్రికెటర్ కేఎల్ రాహుల్ తో ప్రేమాయణం వల్ల వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. ఈమె మరోసారి సోషల్ మీడియా ద్వారా అందరి దృాష్టిని తన వైపుకు తిప్పుకోవడం లో సక్సెస్ అయింది. కేఎల్ రాహుల్ తో వివాహం తర్వాత అతియా శెట్టి స్కిన్ షో తగ్గించింది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ విషయం నిజం కాదని, ఆమె మునుపటి మాదిరిగానే చాలా అందంగా సెక్సీగా కనిపిస్తోందని ఈ ఫోటోలను చూస్తూ ఉంటే అనిపిస్తోందని నెటిజన్స్ మరియు సోషల్ మీడియాలో ఆమె ని ఫాలో అయ్యే వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హీరో సినిమా తో ఇండస్ట్రీ లో 2015 లో ఎంట్రీ ఇచ్చిన అతియా ఆ తర్వాత ముబారకన్ లో కీలక పాత్ర పోషించింది. హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. దానికి తోడు ఇటీవలే క్రికెటర్ రాహుల్ ను వివాహం చేసుకోవడంతో ఈ అమ్మడు సినిమాలకు దూరం అయినట్లుగా టాక్ వినిపిస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా అతియా శెట్టి సినిమా లకు దూరంగా ఉంటుంది. అయితే ఈ రేంజ్ లో అందంగా సెక్సీగా కనిపిస్తున్న ఈ ముద్దుగుమ్మ ను నెటిజన్స్ మరియు మీడియా వర్గాల వారు ఇంకా ఇండస్ట్రీకి చెందిన వారు కూడా సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నారు. చాలా మంది క్రికెటర్స్ భార్య లో ఇండస్ట్రీ లో ఉన్నారు. కనుక అతియా మళ్లీ సినిమాల్లో నటించడంలో తప్పేంటి అంటూ కొందరు ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. మరి స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ మద్దతుతో అతియా శెట్టి రీ ఎంట్రీ ఇచ్చేనా చూడాలి.



# పుష్పపై బిగ్‌బి కామెంట్స్



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన వుష్ప సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ విజయం లో సినిమాలోని పాటలు కీలక పాత్ర పోషించాయి. శ్రీవల్లి పాట ఏ స్థాయిలో ఫేమస్ అయిందో అందరికీ తెల్సిందే. ముఖ్యంగా ఆ పాటలో అల్లు అర్జున్ డాన్స్ చేస్తూ చెప్పు వదిలేసి మళ్లీ చెప్పు వేసుకునే షాట్స్ తెగ వైరల్ అయ్యాయి. ఆ బిట్ ను లక్షలాది మంది సోషల్ మీడియాలో అనుకరించి వీడియోలు చేయడం జరిగింది. ఇప్పటికి కూడా ఆ స్టెప్ గురించి చర్చ జరుగుతోంది. తాజాగా బాలీవుడ్ మెగాస్టార్ బిగ్బి అమితాబచ్చన్ తన కౌన్ బనేగా కరోడ్ పతి షో లో వుష్ప లోని శ్రీవల్లి పాట బన్నీ చెప్పు వదిలేసే స్టెప్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసి మరోసారి సదరు పాటను వార్తల్లో నిలిపాడు. ప్రస్తుతం కౌన్ బనేగా కరోడ్ పతి 15వ సీజన్ నడుస్తున్న విషయం తెల్సిందే. తాజా ఎపిసోడ్ లో వుష్ప సినిమా గురించి ఒక ప్రశ్నను కంటెస్టెంట్ ని అడిగిన అమితాబచ్చన్ ఆ తర్వాత ఆ సినిమాలోని శ్రీవల్లి పాట గురించి స్పందించాడు. అద్భుతమైన సినిమా. శ్రీవల్లి పాట నిజంగా ప్రభంజనం సృాష్టించింది. చెప్పు వదిలేస్తే వైరల్ అవ్వడం నేను జీవితంలో మొదటి సారి చూశాను. ఆ పాట వచ్చిన తర్వాత ఎవరు చూసినా కూడా చెప్పు వదిలేసి డ్యాన్స్ చేయడం నేను చూశాను. ఒక పాటకు అంతగా పాపులారిటీ రావడం కూడా నేను ఎప్పుడూ చూడలేదు అంటూ అమితాబచ్చన్ వుష్ప లోని శ్రీవల్లి పాటపై మరియు బన్నీ డాన్స్ పై ప్రశంసలు కురిపించారు. ఇక ప్రస్తుతం వుష్ప 2 సినిమా షూటింగ్ జరుగుతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న వుష్ప 2 సినిమా ను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయబోతున్నారు. వుష్ప కి గాను బన్నీ జాతీయ అవార్డు అందుకున్నాడు. కనుక రెండో పార్ట్ లో అంతకు మించి నటించే విధంగా ప్లాన్ చేస్తున్నారు. దర్శకుడు సుకుమార్ వుష్ప 2 ని వెయ్యి కోట్ల టార్గెట్ గా రూపొందిస్తున్నట్లుగా తెలుస్తోంది.


# ప్రియుడితో తీన్‌మార్ బ్యూటీఫుల్

పవన్ కల్యాణ్ సరసన తీన్ మార్, సుమంత్ సరసన బోణి చిత్రాల్లో నటించింది కృాఎతి సనోన్. ఆ తర్వాతా టాలీవుడ్ లో బిగ్ కెరీర్ ని ఆశించినా అది సాధ్యపడలేదు. పరాజయాలు ఇబ్బంది పెట్టాయి. కానీ ఈ బ్యూటీ కన్నడ రంగంలో వరుస అవకాశాలు అందుకుంది. బాలీవుడ్ లోను అడపాదడపా అవకాశాలు అందుకుంటూ కెరీర్ బండిని లాగించేస్తోంది. అయితే కెరీర్ కంటే ఈ బ్యూటీ నిరంతరం లవ్ లైఫ్ విషయమై హెడ్ లైన్స్ లోకి వస్తోంది. వుల్కిత్ సామ్రాట్ అనే నటుడు కం మోడల్తో కృాఎతి తన డేటింగ్ ని అధికారికం చేసింది. ఈ జంట షికార్లపై నిరంతరం బాలీవుడ్ మీడియా కథనాలు వండి వారుస్తోంది. ఇప్పుడు మరోసారి దీపావళి ఈవెంట్లో ప్రియుడితో ప్రత్యక్షమై కృాఎతి హాట్ టాపిక్ గా మారింది. పాపులర్ నిర్మాత రమౌష్ తౌరాణీ ఇంట్లో జరిగిన ఈ వేడుకలో ఇతర సెలబ్రిటీలతో పాటు వుల్కిత్-కృాఎతి జంట సందడి చేసారు. అందుకు సంబంధించిన వీడియోలు ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. కర్భంధ కెరీర్ జర్నీ: అందాల కృాఎతి కర్భందా కెరీర్ జర్నీని పరిశీలిస్తే డజను పైగా చిత్రాల్లో నటించింది. 2016లో 'రాజ్ రీబూట్'తో హిందీ చలనచిత్ర రంగ ప్రవేశం చేయడానికి ముందు, కృాఎతి ఖర్బందా సౌత్ సినీ పరిశ్రమలో వరుస చిత్రాలు చేసింది. అనేక యాడ్ ఫిల్మ్లో కనిపించిన తర్వాత 2009లో సుమంత్ సరసన 'బోని' అనే తెలుగు చిత్రంలో కథానాయికగా నటించింది. ఈ చిత్రానికి ప్రతికూల స్పందన లభించినా కానీ కృాఎతి అందచందాలు నటనకు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందనను అందుకుంది. బ్రూస్ లీ- ది ఫైటర్ (2015) రామ్ చరణ్తో తన మొదటి చిత్రంలో, కృాఎతి అతడికి సోదరి పాత్రలో నటించింది. 'ఒంగోలు గీత', 'మిస్టర్ నూకయ్య', 'బెల్లి', 'తిరుపతి ఎక్స్ప్రెస్', 'మాస్తి గుడి, మరియు 'మించాగి నీ బరాలి' వంటి చిత్రాలలో నటించింది. గూగ్లీ (2013) తో పాన్-ఇండియా స్టార్ గా మారడానికి చాలా కాలం ముందు నటుడు యశ్ను పాపులర్ చేసిన సిఇమా గూగ్లీ. ఇందులో కృాఎతి కథానాయిక. ప్రేమలో శరత్ -స్వాతి కొన్ని అపార్థాల కారణంగా విడిపోయిన తర్వాత ఏం జరిగిందనే కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. వారు కొన్ని సంవత్సరాల తర్వాత స్నేహితుడి పెళ్లిలో తిరిగి కలిసాక కథ మలువులు తిరుగుతుంది. తీన్ మార్ (2011) ఆమె తొలి తెలుగు చిత్రం అద్భుతాలు చేయనప్పటికీ పవన్ కళ్యాణ్ సరసన తీన్ మార్ లో కథానాయికగా నటించింది. 40 ఏళ్ల క్రితం ప్రేమకథ .. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రేమ గురించి వునరాలోచించుకునే వ్యక్తి కథతో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రంలో వసుమతి పాత్రలో కృాతి నటించింది. చిర్రు (2010) ఈ సిని మాతో కృాతికి ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీలో మంచి గుర్తింపు వచ్చింది. ఇది కన్న డలో ఆమె తొలి చిత్రంగా గుర్తించబ డింది. ఈ చిత్రంలో చిరంజీవి సర్జా కథానాయకుడు. కృాఎతి నాయికగా మెప్పించింది. ప్రేమ్ అడ్డా (2012) ఈ సినిమా కోసం కృాఎతి తొలిసారిగా డి-గ్లామ్ పాత్రలో నటించింది. ఆమె అప్పటి వరకు తాను పోషించిన అత్యంత ఛాలెంజింగ్ క్యారెక్టర్గా గిరిజ పావులరైంది. ఎందుకంటే దానికి



మేకప్ లేని లుక్, టాన్ తో చెప్పులు లేకుండా నడవడం వంటి అంశాలతో 'రా లుక్'లో కనిపించింది. ఈ సినిమా కోసం ఆమె తన తల్లితో పాటు తన కాస్ట్యూమ్స్ ను స్వయంగా డిజైన్ చేసుకుంది. సూపర్ రంగ (2014) జీవితంలో థ్రిల్ని కోరుకునే రంగా అనే యువకుడి కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. అతను స్వాతితో ప్రేమలో పడతాడు. కానీ అతడు కోరుకున్న థ్రిల్ను ఇంకా కోల్పోతాడు. స్వాతి అప్పుడు ఒక పోలీసు అధికారిని వివాహం చేసుకుంటుంది. ప్రేమికుడు ఈ పరిస్తితిని ఎదుర్కోవటానికి రహస్య అవతార్ లోకి మారతాడు. కృాఎతి నటనకు పేరొచ్చింది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 10 నవంబర్ 2023













నరకాసుర

ఫొటోలుః హర్షవర్ధన్


www.suryaa.com
cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
మీనాక్షిచౌదరి